బీఆర్ఎస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలి

- అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు గులాబీ సైనికులు కృషి చేయాలి
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, జనవరి 20: ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తానని ప్రకటించిందని కానీ అర్హులైన వారికి అందించేందుకు గ్రామ స్థాయిలో బీఆర్ఎస్ నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ కొత్తగా రేషన్‌కార్డులు ఇస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం, ప్రస్తుతం 20 శాతం మంది లబ్ధిదారులకు మాత్రమే కార్డులు జారీ చేస్తున్నదని 80శాతం అర్హులైన వారి జాబితాను గ్రామసభలో అధికారులకు అందజేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80లక్షల మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 18లక్షల మంది మాత్రమే అర్హులని తేల్చారని, అందులో కూడా 15 శాతంలోపే పేర్లు ప్రకటించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1.52కోట్ల ఎకరాలకు రైతుబంధు పథకాన్ని అమలు చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు యోగ్యమైన 1.40 కోట్ల ఎకరాలకు రైతు భరోసా ఇస్తామని చెప్పిన తరుణంలో, నిజమైన రైతులు పథకానికి దూరం కాకుండా లబ్ధిదారుల ఎంపికలో బీఆర్ఎస్ నాయకులు జాగ్రత్త వహించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.26కోట్ల మంది ఉపాధి హామీ కూలీలు ఉండగా, రకరకాల నిబంధనలతో 6 లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా పథకాన్ని వర్తింపజేసేందుకు ప్రభుత్వం యోచిస్తున్నదని, అర్హులైన ఉపాధి హామీ కూలీలకు లబ్ధి చేకూరేలా అధికారులను సంప్రదించాలని సూచించారు. గ్రామ సభల్లో అధికారులతో చర్చించి దరఖాస్తులు అందించి అర్హులకు పథకాలు వర్తింపజేసేందుకు కీలకపాత్ర వహించాలని కోరారు.

హామీల అమలులో సీఎం విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, జనవరి 20: హామీల అమలులో సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మల బాల్‌రాజు అన్నారు. సోమవారం మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. హామీలను తుంగలో తొక్కి సీఎం రేవంత్‌రెడ్డి నయవంచన పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్లు బాపురెడ్డి, సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ దార స్వామి, బీఆర్ఎస్ నాయకులు సూకురి లింగం, నర్సింహారెడ్డి, నితిన్ పాల్గొన్నారు.

మాకూ పథకాలు వర్తింపజేయాలి

- రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల విన్నపం

వినతి పత్రం ఇస్తున్న రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులు

హుస్నాబాద్‌టౌన్, జనవరి 20: రిటైర్డ్ అయినా మాకు పింఛన్ కూడా వస్తలేదు... మమ్మల్ని మా కుటుంబాలను ఎవరు ఆదుకోవాలి... సర్కారు పరంగా వచ్చే పథకాలు మాకు వర్తింపజేయకపోవడతో ఇబ్బందులు పడుతున్నామంటూ ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. హుస్నాబాద్ పట్టణానికి చెందిన పలువురు ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు తమకు పింఛన్‌తో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. మేము ఇప్పటికే ఆరు గ్యారెంటీలకు సంబంధించిన ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నామని రిటైర్డ్ కార్మికులు ముప్పిడి రాజిరెడ్డి, బత్తిని సాయిలు, ఎండీ అజ్జల్ తెలిపారు. కొందరు ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు అనే భావనతో పథకాలు వర్తింపజేసేందుకు ముందుకు రావడంలేదని తమలాంటి వారు దాదాపు 120 మంది వరకు ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆరెకటిక సామాజిక వర్గానికి న్యాయం చేయాలి

బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న సూర్యవంశ ఆరె కటిక సంఘం నాయకులు

గజ్వేల్, జనవరి 20: కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను ప్రభుత్వం అమలు చేసేలా చర్యలు తీసుకొని ఆరెకటిక సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, సభ్యులకు గజ్వేల్ సూర్యవంశ ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. ఆరెకటికలు ఎన్నో ఏండ్లుగా వివక్షతకు గురయ్యారన్నారు. కార్యక్రమంలో సూర్యవంశ ఆరె కటిక సంఘం నాయకులు కళ్యాణ్‌కర్ నర్సింగరావు, రమేశ్, చరణ్, ప్రదీప్ పాల్గొన్నారు.

కవి వెంకట్‌కు సన్మానం

కళా సాహిత్య సన్మానం పొందిన కవి వెంకట్

కొమురవెల్లి, జనవరి 20: మండలంలోని ఐనాపూర్‌కు చెందిన ప్రముఖ పద్యకవి, కవి యాత్ర జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్ రాష్ట్ర సంగీత కళా సాహిత్య సన్మానం పొందాడు. సోమవారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో భారత్ వికాస పరిషత్ వేదికపై కళాసంగమం, సంగీత సాహిత్య సాంస్కృతి కోత్సవంలో లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ, వాగ్దేవి కళాపీఠం వ్యవస్థాపకుడు వెంపరాల వెంకటలక్ష్మీశ్రీనివాసమూర్తి, పద్యం పాఠశాల వ్యవస్థాపకుడు ఘట్టి కృష్ణమూర్తి, అష్టావధాని ములుగు అంజయ్య నుంచి రాష్ట్ర సంగీత, సాంస్కృతిక కళా సాహిత్య అభినందనపత్ర సన్మానం పొందాడు. ఈ సందర్భంగా కవి వెంకట్‌ను ఐనాపూర్ గ్రామస్తులతో పాటు చేర్యాల, సిద్దిపేట, గజ్వేల్ కవులు, కళాకారులు అభినందించారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ కమిటీల ఎన్నిక

నియామకపత్రం అందజేస్తున్న జిల్లా నాయకులు

నంగునూరు, జనవరి 20: మండలంలోని సిద్దన్నపేట ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నూతన కమిటీలను సోమవారం ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా దేవులపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కందికట్ల భాను, ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి రమేశ్, కార్యదర్శిగా మల్లేశ్, ఎంఎస్‌పీ గ్రామ అధ్యక్షుడిగా దూలపల్లి రాజు, ఉపాధ్యక్షుడిగా దూలపల్లి వెంకట్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆరెపల్లి కనకయ్య, నాయకులు దేవులపల్లి కిష్టయ్య రాజు, బాలరాజు పాల్గొన్నారు.

వలస కూలీలతో వరినాట్లు

బైరాన్‌పల్లిలో వరినాట్లు వేస్తున్న బీహార్‌కు చెందిన కూలీలు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 20: యాసంగిలో వరి నాట్లకు కూలీలు దొరకకపోవడంతో రైతులు వలసకూలీలపై ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కూలీలను వరి నాట్ల కోసం తీసుకువస్తున్నారు. మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని పలు గ్రామాల్లో బీహార్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన కూలీలు పెద్ద సంఖ్యలో వరి నాట్లు వేస్తున్నారు. ప్రధానంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మగకూలీలచే నాట్లు వేయిస్తున్నారు. వీరికి ఎకరానికి రూ. 6వేల వరకు చెల్లిస్తున్నట్లు రైతులు తెలిపారు.

ఉపాధ్యాయుడిపై దాడి హేయమైన చర్య

వర్గల్: చౌదర్‌పల్లిలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

మద్దూరు: రేబర్తిలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

వర్గల్, జనవరి 20: రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుపై జరిగిన దాడి హేయమైన చర్య అని పీఆర్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి శశిధరశర్మ అన్నారు. సోమవారం మండలంలోని చౌదర్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులతో కలిసి ఆయన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాములు ఒక మతానికి సంబంధించి మనోభావాలు దెబ్బతీసేలా చేశారని ఆరోపిస్తూ ఒక వర్గం భౌతిక దాడికి దిగడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరెడ్డి, జె.శ్రీనివాస్, జయపాల్‌రెడ్డి, బుచ్చిరాములు, శ్రీపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

బందారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ...

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 20: రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడికి పాల్పడిన దుండగులను శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చుండు రామచంద్రం కోరారు. కొండపాక మండలంలోని బందారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తపస్ రాష్ట్ర నాయకుడు నర్సిరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బాలకనకయ్య, శ్రీనివాస్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, మల్లారెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

మద్దూరులో..

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 20: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ హైస్కూల్ హెచ్ఎం కంబలి రాములుపై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం మద్దూరు మండలంలోని రేబర్తి హైస్కూల్‌లో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో వరదరాజు, డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రభాను, పీఆర్టీయూ టీఎస్ శ్రీనివాస్‌రెడ్డి, టీపీటీఎఫ్ మండల బాధ్యులు చంద్రారెడ్డి, డీటీఎఫ్ మండల బాధ్యులు మల్లేశం, నర్సింహులు, రఫత్, ఉపాధ్యాయులు సంపత్, శిరీష, రవి, కవిత, తిరుమలేశ్ పాల్గొన్నారు.

యువతకు మార్గదర్శి వివేకానందుడు

వివేకానందుడి జయంతిలో పాల్గొన్న నిర్వాహకులు

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 20: యువతకు మార్గదర్శి స్వామి వివేకానందుడు అని ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త సిద్దురెడ్డి అన్నారు. సోమవారం కొండపాక శ్రీ సత్యసాయి ప్రశాంత్ నికేతన్ జూనియర్ కళాశాలలో కళాశాల చైర్పర్సన్ పూర్ణిమ, నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిద్దురెడ్డి మాట్లాడుతూ యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. సమాజంలో చాలా మంది యువత మాదకద్రవ్యాలు, డ్రగ్స్, చెడు వ్యసనాలకు అలవాటు పడి వారి ఉజ్వల భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దన్నారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నెహ్రూ యువ కేంద్రం అడ్వైజర్ చంటి, శాసనసభ సినిమా హీరో ఇంద్రసేన డైస్ ఫిలిం డైరెక్టర్ హర్ష శ్రీనిత, యువకేంద్రం కో ఆర్డినేటర్ రంజిత్ రెడ్డి, అకౌంటెంట్ కిరణ్ సునైన, రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోవుల అక్రమ రవాణాకు అడ్డుకుట్ట

ములుగు, జనవరి 20: గోవుల అక్రమ రవాణాను అడ్డుకొని ఆవులను గోశాలకు తరలించారు. బజరంగ్‌దళ్ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... అక్రమంగా సుమారు 34 ఆవులను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ములుగులో సోమవారం తెల్లవారుజామున ఆవులను తరలిస్తున్న వాహనాన్ని స్థానిక బజరంగ్‌దళ్ సభ్యులు అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించారు. వైద్యపరీక్షల అనంతరం ఆవులను గోశాలకు తరలించినట్లు బజరంగ్‌దళ్ సభ్యులు తెలిపారు. ఆవులను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

గ్రామ సభలను విజయవంతం చేయాలి

రికార్డులను పరిశీలిస్తున్న డీపీవో దేవకీదేవి

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 20: రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో నేటినుంచి నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారిణి(డీపీవో) దేవకీదేవి అన్నారు. సోమవారం మద్దూరు, ధర్మారం గ్రామ పంచాయతీ కార్యాలయాలను ఆమె సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగేవిధంగా అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామ సభలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, ఎంపీవో వీరరాజు, పంచాయతీ కార్యదర్శులు జి. వెంకటేశ్వర్లు, అశోక్ పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 20: రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మద్దూరు ఎంపీడీవో సోమిశెట్టి రామ్మోహన్, ధూళిమిట్ట తహసీల్దార్ సింహాచలం మధుసూదన్ సోమవారం ప్రకటనలో తెలిపారు. 21న మద్దూరు, ధూళిమిట్ట, జాలపల్లి, కొండాపూర్, 22న ధర్మారం, లద్నూర్, గాగిళ్లాపూర్, వల్లంపట్ల, మర్మాముల, నర్సాయపల్లి, తోర్నాల, బెక్కల్, హనుమతండా, 23న వంగపల్లి, సలాఖపూర్, రేబర్తి, బైరాన్‌పల్లి, కూటిగల్, లింగాపూర్, 24న రెడ్యానాయక్‌తండా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వర్గల్‌లో..

వర్గల్, జనవరి 20: మండలంలోని ఆయా గ్రామాల్లో నేటి నుంచి ఈ నెల 24 వరకు గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు వర్గల్ ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. ఇందిరమ్మ ఇడ్లు, రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఆత్మీయభరోసా పథకాలకోసం గ్రామసభల ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

వార్డుల్లో ప్రత్యేక సభలు

హుస్నాబాద్‌టౌన్, జనవరి 20: హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో మంగళవారం నుంచి వార్డుసభలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ తెలిపారు. ఈనెల 21న 1, 2, 3, 4, 5 వార్డుల్లో, 22న 6, 7, 8, 9, 10 వార్డుల్లో, 23న 11, 12, 13, 14, 15 వార్డుల్లో, 24న 16, 17, 18, 19, 20 వార్డుల్లో సభలు నిర్వహిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా, రేషన్ కార్డులు, రైతుభరోసాకు లబ్ధిదారుల పేర్లు వెల్లడించనున్నట్టు చెప్పారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట కమాన్, జనవరి 20 : నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం పట్టణం లో వార్డు సభలను మంగళవారం నుంచి నిర్వహించనున్నామని మున్సి పల్ కమిషనర్ అశ్విత్‌కుమార్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్, వార్డు ఆఫీసర్లు, అన్ని విభాగాల సిబ్బం దితో ఆయన సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి 24 వరకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పురపాలక సంఘంలోని 43 వార్డుల్లో వార్డు సభలు జరగను న్నాయన్నారు.ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అన్నారు.

వెంకటరావుపేటలో పశువైద్య శిబిరం

పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న గోపాలమిత్ర సభ్యులు

తొగుట, జనవరి 20: మండలంలోని వెంకటరావుపేటలో పశుగణాభివృద్ధి శాఖ, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా గోపాలమిత్రల సహకారంతో సోమవారం నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరం విజయవంతమైందని తొగుట పశువైద్యుడు రమేశ్ తెలిపారు. గోపాలమిత్ర సేవలను,ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతలకు సూచించారు. కార్యక్రమంలో ఎఫ్‌పీసీ చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి,వీఏ శ్రీనివాస్, పురుషోత్తం, గోపాలమిత్ర సూపర్‌వైజర్ భాస్కర్‌గౌడ్, గోపాలమిత్ర వాజీద్, పాడి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణరావుపేట, జనవరి 20 : ఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి శ్రవణ్‌కుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోజిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖల సంయుక్త సహకారంతో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రైతు ప్రోత్సాహక పోటీలో గెలుపొందిన పాడి రైతులకు పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎండీ సత్తార్, గోపాలమిత్ర రాజ్‌కుమార్, విజయ డెయిరీ చైర్మన్ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్

మైక్‌సెట్ అందజేస్తున్న నలుగొప్పుల రాములు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి20: కష్టపడి చదివితేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బీఆర్ఎస్ ధూళిమిట్ట మండల సీనియర్ నాయకుడు, బెక్కల్ రామలింగేశ్వరస్వామి ఆలయ మాజీ చైర్మన్ నలుగొప్పుల రాములు అన్నారు. సోమవారం బెక్కల్ ప్రాథమికోన్నత పాఠశాలకు నలుగొప్పుల రాములు తన సొంత ఖర్చుతో రూ. 10వేల విలువచేసే మైక్‌సెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకోవాలన్నారు. పాఠశాలతో పాటు గ్రామంలో నెలకొన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. అనంతరం మైక్‌సెట్ అందజేసిన నలుగొప్పుల రాములును పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్, మాజీ సర్పంచ్ కంకణాల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గుండె చంద్రయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడిచెల్మి రాములు, నాయకులు ఆరె జగన్, సుదర్శన్, గుండె బాబు, ఎర్ర సాయికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల వితరణ

చేర్యాల, జనవరి 20: మండలంలోని పోతిరెడ్డిపల్లి ఎంపీపీఎస్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు రంగు రాజమల్లుగౌడ్ తన తండ్రి రంగు నర్సయ్యగౌడ్ జ్ఞాపకార్థం తాను చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం ప్లేట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయుడు రాజమల్లుగౌడ్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. హెచ్ఎం కిషన్, ఉపాధ్యాయులు ఆయిల్‌రెడ్డి, ఆంజనేయులు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు అందజేసిన ఉపాధ్యాయుడు రాజమల్లుగౌడ్

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత

కొండపాక: విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేస్తున్న కొండపాక, కుకునూరుపల్లి ఎంఈవోలు శ్రీనివాస్‌రెడ్డి, సత్తయ్య

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 20: కుకునూరుపల్లి మండలంలోని మేదినిపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు తిరుమల వెంకటరమణ తన తండ్రి జ్ఞాపకార్థం కొండపాక, కుకునూరుపల్లి మండల విద్యాధికారులు శ్రీనివాస్‌రెడ్డి, సత్తయ్య చేతుల మీదుగా పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడిని ఎంఈవోలు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

బెజ్జంకి, జనవరి 20: మండలంలోని గాగిల్లాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రూ.16 వేల విలువ గల క్రీడా దుస్తులను సోమవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన్ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పవన్‌సింగ్, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, శోభ, లక్ష్మణ్, వెంకటేశ్, తిరుపతిరెడ్డి, తిరుపతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహం నిర్మాణానికి భూమి పూజ

భూమిపూజ చేస్తున్న మాజీ సర్పంచ్

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 20: అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని మోతెలో సోమవారం మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ వాసుదేవరావు

సిద్దిపేట టౌన్, జనవరి 20: మద్యం తాగి వాహనాలు నడిపిన మందుబాబులకు సిద్దిపేట న్యాయస్థానం జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెలువరించింది. సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకా రం.. సిద్దిపేట పట్టణంలోని నర్సాపూర్, ఎంపీడీవో చౌరస్తాలతో పాటు రాజీవ్ రహదారిపైన వాహనాల తనిఖీ నిర్వహించామన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 11 మంది మందుబాబులను పట్టుకుని జడ్జి కాంతారావు ఎదుట హాజరుపర్చగా విచారణ జరిపి రూ.27 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

నిబంధనలు పాటించాలి

సిద్దిపేట టౌన్, జనవరి 20: వాహనదారులు రోడ్డు,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిద్దిపేట వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు సూచించారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ముస్తాబాద్ చౌర స్తా వద్ద వాహనదారులు, యువతకు రోడ్డ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మితిమీరిన వేగం ప్రమాదం

మితిమీరిన వేగం ప్రమాదకరమని సిద్దిపేట ట్రాఫిక్ ఏఎస్సైలు ఉమేశ్, సదాశివరావు అన్నారు. సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద వాహనదారులకు మోటారు వాహన చట్టం నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

గొడుగుపల్లిలో

రాయపోల్,జనవరి 20 : రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దౌల్తాబాద్ ఎస్సై ప్రేమ్‌దీప్ అన్నారు. దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లిలో ఆటో డ్రైవర్లు,వాహదారులు,యువకులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

23న కబడ్డీ జట్ల ఎంపిక

గజ్వేల్, జనవరి 20: జిల్లా స్థాయి కబడ్డీ సీనియర్ పురుషుల విభాగం, సబ్‌జూనియర్ బాల, బాలికల జట్లను ఈనెల 23న గజ్వేల్ పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో ఉదయం 10గంటలకు ఎంపిక చేస్తామని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్సీ సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు సీనియర్ పురుషులకు ఫిబ్రవరి 1నుంచి 4వరకు ఆదిలాబాద్ జిల్లాలో, సబ్ జూనియర్ బాలబాలికలకు వికారాబాద్ జిల్లాలో ఎంపికచేస్తారన్నారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకార